క్లుప్తంగా

హెల్ప్ డెస్క్‌ను వినియోగించుకోవాలి

మణుగూరురూరల్: మణుగూరు మండలంలో నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వ ఆదర్శ ఆశ్రమ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని హెల్ప్ డెస్క్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల యాజమాన్యం సూచించింది. మంగళవారం హెల్ప్ డెస్క్‌లో మణుగూరు పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశం పొందగోరేందుకు విద్యార్థులకు తలెత్తిన అనుమానాలను నిర్వాహకులు నివృత్తి చేశారు. కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, మైనింగ్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాలకు గాను ఒక్కొక్క విభాగానికి 60 సీట్ల చొప్పున 180సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఆయా విభాగాల్లో విద్యార్థులు ప్రవేశం పొందవచ్చన్నారు. వివరాలకు ప్రిన్సిపాల్ 9000639643, 9705144512 నంబర్లకు సంప్రదించవచ్చని హెల్ప్ డెస్క్ నిర్వాహకులు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు న్యాయం

అశ్వాపురం: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ నియోజకవర్గ నాయకురాలు పోలెబొయిన శ్రీవాణి అన్నారు. అశ్వాపురం, పాములపల్లి గ్రామాల్లో మంగళవారం శ్రీవాణి కాంగ్రెస్ ప్రజాచైతన్య యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ.. వరంగల్ రైతు డిక్లరేషన్, హైదారాబాద్ యూత్ డిక్లరేషన్ కరపత్రాలు అందజేస్తూ ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, సీనియర్ నాయకుడు గాదె కేశవరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ క్విజ్‌పై ప్రచారం

దమ్మపేట: రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీల గురించి ములకలపల్లి జెడ్పీటీసీ సభ్యురాలు సున్నం నాగమణి ప్రచారం చేశారు. మంగళవారం మండల పరిధిలోని గండుగుపల్లి గ్రామంలో పర్యటించిన ఆమె.. క్విజ్ పోటీలలో పాల్గొనాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రుణమాఫీ, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, నిరుద్యోగ భృతి తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏనుగుల అర్జునరావు, మద్దిశెట్టి సత్యప్రసాద్, వెలివేల శ్రీను, షుకూర్, చిలకా శ్రీను, చింతకాయల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి

మణుగూరురూరల్: సీపీఐని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.అయోధ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో జరిగి సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రజలను చైతన్యవంతం చేస్తూ.. పోరాటాలు కొనసాగించాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకం, బీసీ రుణాలను అర్హులందరికీ అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి లక్ష్మీకుమారి, నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు ఆర్.లక్ష్మీనారాయణ, నాయకులు జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, తోట రమేష్, అక్కి నరసింహారావు, ఎస్‌కె.సర్వర్, ఎస్‌వి.నాయుడు, దశరథం, సోందె కుటుంబరావు, వీరయ్య, రాములు, బిక్షం పాల్గొన్నారు.

అర్హులందరికీ వర్తింపజేయాలి

బూర్గంపాడు: అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాలనర్సారెడ్డి అన్నారు. సారపాకలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పేదల ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఊరిలో ఒకరిద్దరికి కాకుండా ఇల్లు లేని ప్రతి పేదవాడికీ ఇల్లు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలన్నారు. పోడు భూముల పట్టాల విషయంలో కూడా అర్హులందరికీ న్యాయం చేయాలన్నారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, బయ్యా రాము, శ్యామల అజయ్‌కుమార్, కందుకూరి నాగేశ్వరరావు, ఎస్కె అబీదా, గుంటక కృష్ణ, రాయల వెంకటేశ్వర్లు, కనకం వెంకటేశ్వర్లు, వై అప్పారావు, బర్ల తిరుపతయ్య పాల్గొన్నారు.

ప్రిపరేషన్‌కు చేయూత

బూర్గంపాడు: అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన బిందుప్రియ సివిల్స్ ప్రిపరేషన్‌కు చేయూతనందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్‌ను కోరింది. జిల్లా కలెక్టర్ అనుదీప్ సూచన మేరకు మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ స్పందించి బిందుప్రియకు సివిల్స్ ప్రిపరేషన్స్‌కు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను అందించేందుకు ముందుకు వచ్చారు. రూ.10వేల విలువైన సివిల్స్ ప్రిపరేషన్ బుక్స్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ చేతుల మీదుగా బిందుప్రియకు అందించారు. భవిష్యత్‌లో కూడా బిందుప్రియ సివిల్స్ ప్రిపరేషన్‌కు తమ వంతు సహకారమందిస్తామని మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ చైర్మన్ మాగంటి వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సాయికిరణ్ పాల్గొన్నారు.

ఖైదీలకు న్యాయ అవగాహన సదస్సు

- అవగాహన లేకపోవడంతోనే నేరచరిత్ర
- శిక్షా కాలంలో ప్రవర్తన మారాలి
- సదస్సులో న్యాయమూర్తి వ్యాఖ్య



భద్రాచలం సబ్‌జైల్‌లో మాట్లాడుతున్న న్యాయమూర్తి వెంకటేశ్వర్లు

భద్రాచలంఅర్బన్: ఖైదీలు చట్టాలపై అవగాహన ఉండాలని భద్రాచలం కోర్టు న్యాయమూర్తి వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం భద్రాచలం సబ్ జైల్లో ఖైదీలకు న్యాయ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఖైదీలకు చట్టాలపై అవగాహన లేక నేరస్తులుగా మారి జైలుపాలవుతున్నారన్నారు. జైలు నుంచి ఖైదీలు బయటకు వెళ్లిన తరువాత తమ నడవడికను మార్చుకుని జీవించాలని సూచించారు. ఫ్రీ లీగల్ ఎయిడ్ లాయర్లు పేదవారికి న్యాయ సహాయం అందజేస్తారని వివరించారు. అనంతరం మౌలిక వసతులపై ఖైదీలతో మాట్లాడి వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సబ్ జైల్ అధికారి ఉపేందర్, న్యాయవాదులు గౌతమ్ కుమార్, కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై..

మాదక ద్రవ్య నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం భద్రాచలం జ్యుడిషల్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో న్యాయ అవగాహన సదస్సును న్యాయమూర్తి వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలు ఉత్పత్తి, రవాణా చేయడం వల్ల నష్టాలను వివరించారు. సదస్సులో బార్ వైస్ ప్రెసిడెంట్ తరుణి, పడిసిరి శ్రీనివాసరావు, కాపుల ప్రకాష్ రావు, డి.సంధ్య, ప్రవీణ్ కుమార్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం..



కేసీఆర్ కాలనీ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

ములకలపల్లి: మారుమూల గ్రామాలకు సైతం రోడ్లు, వీధిలైట్లు, తాగునీరు తదితర మౌలిక వసతుల కల్పనకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం సాయశక్తులా కృషి చేస్తోందని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. మండలకేంద్రంలోని కేసీఆర్ కాలనీ (డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు), రేగులకుంట గ్రామాల్లో మంగళవారం పర్యటించిన ఎమ్మెల్యే.. స్థానిక సమస్యలను పరిష్కరిస్తాని హామీ ఇచ్చారు. యుద్ధప్రాతిపదికన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.రేగులకుంట గ్రామంలో 180 ఎకరాలకు సంబంధించి, గ్రామానికి చెందిన 37 మంది లబ్ధిదారులకు పోడు పత్రాలు మంజూరయ్యాయాని తెలిపారు. స్థానిక సర్పంచ్ బీబినేని వీరభద్రం, గడ్డం భవాని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ శ్రీను, ఎంపీటీసీ శనగపాటి మెహరమణి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, నాయకులు పువ్వాల మంగపతి, పర్వతనేని అమర్‌నాథ్, బండి కొమరయ్య, ఇతర నాయకులు, పలువురు సర్పంచ్‌లు, మండల అధికారులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

దమ్మపేట: క్రీడాకారులను ప్రోత్సాహించే ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దగొల్లగూడెం గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు ఎమ్మెల్యే ట్రోఫీలు, నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడాలను ప్రోత్సాహించే దిశగా ప్రతి గ్రామంలోను క్రీడా మైదానాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, ఉప సర్పంచ్ దారా యుగంధర్, జలగం వాసు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు కదలిరావాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరురూరల్: జూలై 2వ తేదీన ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఖమ్మంలో నిర్వహించే రాహుల్‌గాంధీ భారీ బహిరంగ సభకు పొంగులేటి శ్రీనన్న సైన్యం కదిలి రావాలని పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం హనుమాన్ ఫంక్షన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది స్థానాల్లో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందడం ఖాయమని అన్నారు. 2న జరిగే భారీ బహిరంగ సభకు పొంగులేటి సైన్యం, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మణుగూరు వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్‌లు కరివేద వెంకటేశ్వరరావు, గోరంట్ల కనకయ్య, తరుణ్‌రెడ్డి, కె.శ్రీనివాసరావు, మధుకుమార్, వెంకన్న పాల్గొన్నారు.

ఉచిత ఫిజియోథెరపీ

దుమ్ముగూడెం: దివ్యాంగ విద్యార్థులు ఎస్‌ఎస్‌ఏ ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహిస్తున్న ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కనకనాగు పిలుపునిచ్చారు. మంగళవారం లక్ష్మీనగరం గ్రామంలోని సీఎస్ఐ పాఠశాల అవరణలో దివ్యాంగ విద్యార్థులకు ఉచితంగా ఫిజియోథెరపీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి మంగళవారం ఈ కార్యక్రమం ఉంటుందని, దీనిని ప్రతి ఒక్క దివ్యాంగ విద్యార్థీ ఉపయోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీ టీచర్ రాగిణి, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం

చర్ల: మండలంలోని సత్యనారాయణపురం ప్రభుత్వ వైద్యశాల పరిధిలో ఉన్న పెదమిడిసిలేరులో మంగళవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని 45 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారిణి డాక్టర్ మోనిక మాట్లాడుతూ.. వర్షాకాలంలో ప్రబలే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం గ్రామంలో వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు. మురికిగుంతల్లో యాంటి లార్వల్ టిమిఫోస్ ద్రావకాన్ని చల్లారు. కార్యక్రమాల్లో డీపీఎంఓ సీహెచ్ సత్యనారాయణ, హెచ్‌ఈఓ బాబూరావు, హెల్త్ సూపర్‌వైజర్ అమ్మాజీ, హెల్త్ అసిస్టెంట్లు వేణు, వరప్రసాద్, కృష్ణవేణి, ఆశా కార్యకర్తలు కుమారి, నాగలక్ష్మి, వరలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

మణుగూరురూరల్: బీఆర్‌ఎస్ మహిళా నాయకురాలు చెరుకు సుధ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ.. సింగరేణి ఏరియా ఆస్పత్రిలో వైద్యచికిత్సలు పొందుతోంది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ నాయకులు మంగవారం సుధను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య ఖర్చుల కోసం రూ.10వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తాళ్లపల్లి యాదగిరిగౌడ్, వట్టం రాంబాబు, కీసర శ్రీనివాస్‌రెడ్డి, యూసఫ్ షరీఫ్, నూకారపు రమేష్, శ్రీను పాల్గొన్నారు.

దోమల మందు పిచికారీ

దమ్మపేట: మండల పరిధిలోని పలు గ్రామాల్లో పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం దోమల మందు పిచికారీ చేశారు. ఆర్లపెంట, కొడిసెగట్టు, బొల్లిగట్టు గ్రామాల్లో మలేరియా వ్యాధి ప్రబలకుండా ముందస్తుగా దోమల మందును పిచికారీ చేశారు. ప్రభుత్వ డాక్టర్ దివాకర్ పలు సూచనలు చేశారు. పరిసరాలలో ఉన్న నీటి నిల్వలను పారబోయించారు. సబ్‌యూనిట్ అధికారి వెంకటేశ్వరరావు, సీహెచ్‌ఓ కోటేశ్వరరావు, హెచ్‌ఈఓ సత్యనారాయణ, హెచ్‌ఎస్ బషీరుద్దిన్, విజయరెడ్డి, అరోజ్య, లక్ష్మమ్మ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీపీ మృతికి సంతాపం

భద్రాచలంఅర్బన్: భద్రాచలానికి చెందిన ములకలపల్లి నాగరాజు హైదరాబాద్ ఏసీబీ కోర్టులో ఏపీపీగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి ఆయన గుండెపోటుతో మృతి చెందగా మృతదేహాన్ని మంగళవారం భద్రాచలం తీసుకొచ్చారు. ఏఎస్పీ పరితోష్ పంకజ్, న్యాయమూర్తి వెంకటేశ్వర్లు, సీఐ నాగరాజురెడ్డి, భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట దేవదానం తదితరులు నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ సభ్యులు, పోలీసు ఉద్యోగులు పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

భద్రాచలంటౌన్: రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్‌దారుల సమస్యలను వెంటనే పరిష్కారించాలని కోరుతూ నేడు భద్రాద్రి కలెక్టరేట్ వద్ద నిర్వహించే నల్లబాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భద్రాద్రి డివిజన్ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వర్లు అన్నారు. భద్రాచలం పట్టణంలోని అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిరసన, కలెక్టర్ వినతిపత్రం అందజేత కార్యక్రమాల్లో పెన్షనర్లు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

పంచాయతీ కార్మికుల సమ్మె నోటీస్

చర్ల: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తామంతా జూలై 6 నుంచి నిరవధిక సమ్మెను చేపట్టనున్నట్లు మంగళవారం పంచాయతీ కార్మికులు మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కొలగాని బ్రహ్మచారి మాట్లాడారు. మల్టీపర్పస్ విధానం రద్దు, పంచాయితీ కార్మికులకు రూ.26 వేలు వేతనం, ప్రమాద బీమా సౌకర్యం తదితర ఆయన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు విజయ్, కల్యాణ్ మండల నాయకులు నర్సింహారావు, రమేష్, త్రీమూర్తులు, సురేందర్, గోపాల్, నాగేశ్వరావు, వల్లి శ్రీను, ప్రసాద్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

భద్రాచలంఅర్బన్: మతోన్మాదం నుంచి దేశాన్ని, భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందామని సమాజిక సేవా సంఘం భారత్ బచావో బాధ్యులు మల్లెల రామనాథం అన్నారు. మంగళవారం పట్టణంలోని పాత మార్కెట్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మన పూర్వీకులు కుల మత ప్రసక్తి లేని లౌకిక భారత రాజ్యాంగాన్ని మనకు అందించారని, కానీ నేటి పాలకులు మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని విమర్శించారు. దుర్మార్గపు మనువాదాన్నే రాజ్యాంగంగా తేవాలని కొందరు పాలకులు శరవేగంగా పావులు కదుపుతున్నట్లు ఆరోపించారు. ఈ సందర్భంగా భారత్ బచావో కరపత్రాలు విడుదల చేసారు. చల్లగుండ్ల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డాక్టర్ బత్తుల కృష్ణయ్య, తాండ్ర వెంకటేశ్వర్లు, నాజర్ అహ్మద్, పూనెం వీరభద్రం, రామాచారి, ఆదినారాయణ, రవివర్మ, రామాచారి, దాసరి శేఖర్, బందు వెంకటేశ్వరరావు, భూషణం, పలు పార్టీలు, ప్రజాసంఘాల బాధ్యులు, న్యాయవాదులు, మేధావులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి



దమ్మపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

దమ్మపేట: వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు రోజువారీ కనీస వేతనంగా రూ.600 ఇవ్వాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు అమర్లపూడి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డ్‌లో వ్యవసాయ కార్మికుల సమావేశం నిర్వహించారు. అనంతరం తహసీల్ వరకు ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ స్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ.. 50 ఏళ్లు దాటిన వ్యవసాయ కార్మికులకు జీవన భృతిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయంలో యాంత్రీకరణను తగ్గించి కార్మికులకు ఉపాధి కల్పించాలని, ఇళ్లు లేనివారికి డబుల్ బెడ్రూం కట్టించి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బండి ఆదినారాయణ, వెంకటేష్, గంగరాజు, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.తహసీల్ ఎదుట ధర్నా

అశ్వారావుపేటరూరల్: వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ.. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాన్ని రూ.600 రూపాయాలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎల్‌డీసీ వీరయ్యకు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంగాల కల్లయ్య, కారం వెంకటేష్, బాడిస లక్ష్మణ్ ఉన్నారు.

పొదుపుపై అవగాహన ఉండాలి



దుమ్ముగూడెం: విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న హెచ్‌ఎం, బ్యాంకు మేనేజర్

దుమ్ముగూడెం: విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే పొదుపుపై అవగాహన ఉండాలని లక్ష్మీనగరం ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ సుబ్బారావు, నర్సాపురం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేవీ కాంతారావులు తెలిపారు. మంగళవారం నర్సాపురం పాఠశాలలో భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల విద్యార్థులకు ఆల్ ఇండియా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆల్ ఇండియా క్విజ్ ఫర్ ఫైనాన్షియల్ అండ్ లిట్రసి బ్లాక్ లెవల్‌పై పోటీలను నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన నర్సాపురం విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఫైనాన్షియల్ లిట్రసి టీం కౌన్సెలర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: మణుగూరు సబ్ డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్థానిక జెడ్పీ కోఎడ్యుకేషన్ ఉన్నత పాఠశాలలో ఎస్‌బీఐ మణుగూరు శాఖ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఆల్ ఇండియా ఫైనాన్షియల్ లిటరసీ(ఏఐఎఫ్‌ఎల్) క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా.. మణుగూరు జెడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. వీరితోపాటు ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ బి.రాములు సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు రూ.5వేల నగదును పారితోషకంగా అందించారు. సీఎఫ్‌ఎల్ కౌన్సెలర్ లక్ష్మణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పటేల్ లక్ష్మీనారాయణ, స్టాఫ్ సెక్రటరీ ఎస్‌కె.మీరాహుస్సేన్, ఉపాధ్యాయులు ఎస్.జ్యోతి, టి.వెంకన్న పాల్గొన్నారు.

అభివృద్ధి బాటలో మణుగూరు

మణుగూరురూరల్: సీఎం కేసీఆర్ పాలనలో పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు నేతృత్వంలో మణుగూరు మండలం అభివృద్ధి బాటలో పయనిస్తోందని మణుగూరు జెడ్పీటీసీ పోశం నరసింహారావు అన్నారు. మంగళవారం జెడ్పీటీసీ కార్యాలయంలో ఆయన సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సమావేశంలో ఎంపీపీ కారం విజయకుమారి, ఎంపీటీసీలు గుడిపూడి కోటేశ్వరరావు, కణితి బాబురావు, రమ్య, సమ్మక్క, సర్పంచ్‌లు కె.జంపేశ్వరి, బి.రజిత, పి.ఈశ్వరమ్మ, కె.తిరుపతమ్మ, కె.ముత్తయ్య, జ్యోతి, కృష్ణవేణి, రామకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యుడు జావిద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

అంకితభావానికే నైటింగేల్ అవార్డు



నైటింగేల్ అవార్డు గ్రహీత సుశీల దంపతులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

చండ్రుగొండ: వైద్యసేవలో మమేకమై విధుల పట్ల అంకితభావంతో పనిచేయడంతోనే ఏఎన్‌ఎం తేజావత్ సుశీలకు నైటింగేల్ అవార్డు దక్కిందని జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి అన్నారు. అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏఎన్‌ఎంగా పనిచేస్తున్న తేజావత్ సుశీల ఇటీవల రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతులమీదుగా నైటింగేల్ అవార్డు అందుకున్న విషయం విదితమే. ఈ క్రమంలో మద్దుకూరు గ్రామంలో మంగళవారం సుశీల దంపతులకు పౌర సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.రేవతి, మాజీ ఎంపీపీ గుగులోతు బాబు, సర్పంచ్ పద్దం వినోద్, ఎంపీటీసీ బొర్రా లలిత, పాఠశాల హెచ్‌ఎం మంగవేణి, డాక్టర్లు తన్మయి, ప్రియాంక, పంచాయతీ సెక్రటరీ కృష్ణకుమారి పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

భద్రాచలంటౌన్: సమాజంలోని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం వల్ల మరో వ్యక్తి ప్రాణాలు నిలపవచ్చని భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ బి.రామారావు అన్నారు. భద్రాచలం ఆర్టీసీ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ పృథ్వీరాజు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్ వెంకటకృష్ణ, సీఐ గౌతమి, అల్లం నాగేశ్వరరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

భద్రాచలంటౌన్: క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని భద్రాచలం పట్టణ వైద్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావ్ అన్నారు. పట్టణంలోని కొత్తపేట కాలనీలో మంగళవారం నిర్వహించిన ఏడు పెంకుట ఆటలో ప్రతిభ కనబరిచిన మహిళలకు, యువకులకు ఆయన బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. వెంకట్, రాజీవ్, రమాకాంత్ పాల్గొన్నారు.

పట్టాలను రద్దు చేయాలి

చర్ల: మండలంలోని దేవరాపల్లి పెద్ద చెరువులో ఉన్న భూమికి సంబంధించి అటవీ హక్కుల చట్టం ద్వారా జారీ చేసిన పట్టాలను రద్దు చేయాలని దేవరాపల్లి సర్పంచ్ కారం సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు తెల్లం లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం వారు పెద్ద చెరువును పరిశీలించి పట్టాలు జారీ చేయబడిన భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవరాపల్లి చెరువు శిఖంలో 2005వ సంవత్సరానికి ముందు నుంచి సాగులో లేని 7 ఎకరాల 95 సెంట్ల భూమికి సంబంధించి నలుగురికి దొడ్డిదారిన పట్టాలు జారీ చేశారని ఆరోపించారు. వీరు పక్కన ఉన్న కుదునూరు పంచాయతీలో దరఖాస్తు చేయగా, అక్కడి అటవీహక్కుల కమిటీ వారు గుట్టుచప్పుడు కాకుండా సర్వే చేసి పట్టాలు జారీ చేశారని పేర్కొన్నారు. అటవీ ఈ పట్టాలను వెంటనే రద్దు చెరువును కాపాడాలని వారు కోరారు.

వాయిదా సరికాదు

మణుగూరురూరల్: సింగరేణి సంస్థలో ఈపీ టెక్నీషియన్ల కౌన్సెలింగ్ వాయిదా వేయడం సరికాదని సీనియర్, జూనియర్ టెక్నీషియన్లు పేర్కొన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. నాలుగేళ్ల నుంచి కౌన్సెలింగ్ నిర్వహించాలని కోరుతుండగా యాజమాన్యం ఈ నెల 28న కౌన్సెలింగ్‌కు నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. ఇంతలోనే మళ్లీ వాయిదా వేశారని, ఫలితంగా పిల్లలను ఎక్కడ చేర్పించాలో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. కాగా, సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి వి.వెంకటరత్నం మాట్లాడుతూ.. యాజమాన్యం త్వరగా కౌన్సెలింగ్ తేదీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. నాయకులు ప్రసాద్, లక్ష్మణ్‌రావు, రామ్మూర్తి, విలన్ రాజు, శంకర్, మల్లయ్య, నర్సింహారెడ్డి, బిక్షపతి, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

బొగ్గు లారీ ఢీకొని గేదె మృతి

మణుగూరురూరల్: బొగ్గు లారీ ఢీకొట్టడంతో గేదె మృత్యువాత పడిన సంఘటన మంగళవారం దమ్మక్కపేట గ్రామం బీటీపీఎస్ వద్ద చోటుచేసుకుంది. కొన్ని రోజుల క్రితం బొగ్గు లారీ ఢీకొనడంతో నాలుగు గేదెలు మృతి చెందగా.. సోమవారం రాత్రి ఒక గేదె మృతి చెందింది. దీంతో ఆగ్రహించిన బాధితులు, గ్రామస్తులు బొగ్గు లారీని నిలిపి ఆందోళన చేపట్టారు. అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినప్పటికీ బొగ్గు లారీల మితిమీరిన వేగాన్ని అదుపు చేయడం లేదని, దీనివల్ల ప్రజలు, పశువుల ప్రాణాలు పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాసేపటికి ఆందోళన విరమించడంతో ట్రాఫిక్ సద్దుమణిగింది.

కనీస వేతనాలు చెల్లించాలి



చర్ల: కేజీబీవీలో మాట్లాడుతున్న మురళీమోహన్

చర్ల: కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పని చేసే ఉపాధ్యాయులు, సిబ్బందికి కనీస వేతనాలు చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.మురళీమోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి అక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిబ్బంది, విద్యాలయంలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్‌కుమార్, చర్ల, దుమ్ముగూడెం మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.బాలకృష్ణ, కె.రాంబాబు, ఎస్.శ్రీనివాస్, విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు బి.వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: కేజీబీవీ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు కనీస వేతనం చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు మురళీమోహన్ డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం జిల్లా, మండల కమిటీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ... ప్రతి కేజీబీవీకి రిజర్వు ఫండ్ లక్ష రూపాయలు ఇవ్వాలని, రెగ్యులర్ ఉపాధ్యాయులలాగే అన్ని రకాల సెలవులు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యస్.విజయ్ కుమార్, చర్ల, దుమ్ముగూడెం మండల అధ్యక్షా, ప్రధాన కార్యదర్శులు వి.బాలకృష్ణ, కె.రాంబాబు, యస్.శ్రీనివాస్, రూపవినయ్‌లు పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: కస్తూర్బా గాంధీ పాఠశాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు కనీస వేతన చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.మురళి అన్నారు. భద్రాచలం పట్టణంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను టీఎస్‌యూటీఎఫ్ జిల్లా, మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్, శ్రీను, బాలకృష్ణ, శ్రీనివాస్, లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.